క్లుప్తంగా

భోజనశాల ప్రారంభం



సాయిబాబాకు పాలాభిషేకం చేస్తున్న భక్తులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరం ఆవరణలో దాతల సహకారంతో నిర్మించిన భోజనశాల భవనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. దాతలను ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, బుస్సా మహేష్, బాలాజీ, శ్రీను, కృష్ణయ్య, రాజశేఖరశర్మ, భక్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అలసత్వం వహించొద్దు

నేరేడుచర్ల : గ్రామాల్లో పారిశుద్ధ్యంపై అలసత్వం వహించవద్దని ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల మండలంలోని కందులవారిగూడెంలో పారిశుద్ధ్య పనులు, నర్సరీ, అంగన్‌వాడీ కేంద్రాలు, తాగునీటి ట్యాంకులు, గ్రామ పంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తీగల చెరువుకు సాగర్ నీరు



తీగల చెరువుకు నీటిని విడుదల చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని తీగల చెరువులో చుక్క నీరు లేక రైతులు సాగు నీటి కోసం, పశువులు తాగు నీటి కోసం అల్లాడుతుండటంతో చెరువులోకి సాగర్ నీరు విడుదల చేస్తున్నట్లు కాంగ్రెస్ మండల నాయకుడు ఆదూరి కిషోర్‌రెడ్డి తెలిపారు. చెరువులోకి నీరు వెళ్లేందుకు మట్టపల్లి మేజర్‌కాల్వకు అనుసంధానంగా ఉన్న కాలువలో అడ్డుగా ఉన్న కంపచెట్లు, రాళ్లు గురువారం తొలిగింపజేసి మాట్లాడారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కర్నె రమణావెంకటేశ్వర్లు, నాయకులు వీరబాబు, మల్లెపంగు గోపయ్య తదితరులు ఉన్నారు.

ఆదర్శ గ్రామపంచాయతీల సందర్శన



గణపవరంలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారుల బృందం

మునగాల : మండలంలో ఆదర్శ గ్రామపంచాయతీలుగా ఎంపికైన మునగాల, గణపవరంలను గురువారం రెండు అధికారుల బృందాలు సందర్శించాయి. ఆయా గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. మురుగు కాలువల నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, సెగ్రిగేషన్ షెడ్లు, వాల్ రైటింగ్ తదితర వాటిని పరిశీలించారు. మునగాల గ్రామపంచాయతీని చిలుకూరు ఎంపీడీఓ, ఏపీఓ, టీఏలతో కూడిన ప్రత్యేక బృందం సందర్శించగా, గణపవరం గ్రామపంచాయతీని హుజూర్‌నగర్ ఎంపీడీఓ ఆధ్వర్యంలో అధికారుల బృందం సందర్శించినట్లు ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు టి.చంద్రశేఖర్, డి.వీరారెడ్డి తెలిపారు.

క్రీడా దుస్తులు అందజేత



క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : తెలుగు భాషా దినోత్సవం, అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు రూ. 15 వేల విలువ గల క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఉపాధ్యాయులు బికోజి, రామమూర్తి, బాలు, వీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకిరాములు, వెంకటేశ్వర్‌రావు, అన్నపూర్ణ, నరసింహారావు ఉన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మోతె : క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు అన్నారు. గురువారం మోతె మండలంలోని తుమ్మగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మామిళ్లగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 31న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రేణుక, కోటి, నాగేశ్వరరావు, మల్లేశ్వరి, నాగమణి పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

మోతె : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానంపై పట్టు సాధించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురుదేవ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం మండలంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ గోపాల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆశ, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, ఆర్ఐ మన్సూర్‌అలీ, ఏఎస్ఓ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముదిరెడ్డి మదుసూధన్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రేణుక, ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీను, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తా

మోతె : ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం మోతె మండలంలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయ మరమ్మతులకు ఆమె 200 బస్తాల సిమెంట్‌ను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ముత్యాలమ్మ ఆలయం వద్ద విద్యుత్ సౌకర్యానికి గాను ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆలయం వరకు విద్యుత్ లైన్ కోసం 8 స్తంభాలు, మెటీరియల్ మంజూరు చేయిస్తానని తెలిపారు. చెట్ల గుట్ట వద్ద గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి లక్ష రూపాయల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు.



మోతె : సిరికొండలోని ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బోనమెత్తిన ఎమ్మెల్యే పద్మావతి

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుక్కడపు నాగరాజు గత అసెంబ్లీ ఎన్నికల్లో పద్మావతిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే ముత్యాలమ్మ తల్లికి బోనం చెల్లిస్తానని మొక్కుకున్నారు. ఆమె గెలుపొందడంతో గురువారం గుడిబండలో నిర్వహించిన ముత్యాలమ్మ పండుగలో ఎమ్మెల్యేతో కలిసి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి ముత్యాలమ్మకు బోనం సమర్పించి తన మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఎండీ.రఫీ, ఇర్ల సీతారాంరెడ్డి, సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, ఏర్నేని బాబు, మండలపు శేషు తదితరులు ఉన్నారు.



కోదాడరూరల్ : గుడిబండలో బోనం ఎత్తుకొని ఆలయానికి వెళ్తున్న ఎమ్మెల్యే పద్మావతి

రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

కోదాడ : పట్టణంలోని నాలుగు వార్డులతో పాటు చిలుకూరు, కోదాడ మండల ప్రజలకు ప్రధానమైన కట్టకొమ్ముగూడెం రహదారి గుంతలు పడి అధ్వానంగా మారాయని, వెంటనే ఆయా దారుల్లో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ పలువురు నాయకులు గురువారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వర– శకుంతల థియేటర్ నుంచి పెరిక హాస్టల్, అక్కడి నుంచి రామ్మూర్తి నగర్ వద్ద ఉన్న జాతీయ రహదారి వరకు, పెరిక హాస్టల్ నుంచి బైపాస్ రోడ్డు వరకు రోడ్డును విస్తరించడంతో పాటు డ్రైన్స్ ఏర్పాటు చేయాలని, అందుకు దాదాపు రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కట్టెబోయిన శ్రీనివాస్, తిపిరిశెట్టి రాజు, కందుల కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, దేగ కొండయ్య తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్

చిలుకూరు : మండలంలోని తహసీలల్దార్, మండల పరిషత్ కార్యాలయాలను గురువారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ల జాబితా వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ గదిని పరిశీలించి రిజిస్ట్రేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం వద్ద ఉన్న సీత్లాతండాకు చెందిన ఓ రైతు తన భూసమస్యను కలెక్టర్‌కు తెలపడంతో తక్షణమే రైతు సమస్య పరిష్కారం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, తహసీల్దార్ ధృవకుమార్, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి పీహెచ్‌సీ తనిఖీ

మఠంపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వైద్యశాల నిర్వహణ, మందుల నిలవలు, సిబ్బంది హాజరు, పని తీరు గురించి విధుల్లో ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మఠంపల్లిలో రూ.80 కోట్లతో చేపట్టనున్న మట్టపల్లి– హుజూర్‌నగర్ ప్రధాన రహదారి విస్తరణ పనులకు శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేయబోయే శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సాగర్ సిమెంట్ పరిశ్రమ సమీపంలోని హెలీప్యాడ్ స్థలాన్ని, ప్రధాన రహదారిపై ఏర్పాటు చేస్తున్న పైలాన్‌ను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌డీఓ శ్రీనివాసులు, ఆర్ఐ జానీపాష, తదితరులు ఉన్నారు.



చిలుకూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతుతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్

గ్రామాల్లో భూసమస్యలు పరిష్కరించాలి

మునగాల : రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత ప్రజల భూసమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పలువురు బీసీ అనుబంధ సంఘాల రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునగాలకు చెందిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, ఇళ్ల పంపిణీలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇల్లులేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుడు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీసీ విద్యార్థి సంఘం నాయకులు

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నడిగూడెం : ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



హుజూర్‌నగర్ : ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్ : ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్, పీడీ జనార్దన్, ఉపాధ్యాయులు జయప్రద, శైలజ, లక్ష్మి, మాధవి, కమలమ్మ, కరుణ, జానీబేగం, విజయలక్ష్మి, గ్రేస్‌మేరీ, రజిత, షబానా, విజయ విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల గురుకుల పాఠశాలలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఒలింపిక్స్ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్.వాణి, వైస్ ప్రిన్సిపాళ్లు ఏ.వెంకటేశ్వర్లు, సుధా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృభాష గౌరవాన్ని కాపాడాలి

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ మాతృభాష గౌరవాన్ని కాపాడాలని ఆర్కిడ్ స్కూల్ చైర్మన్ గెల్లి రవి అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్కిడ్ స్కూల్‌లో తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రసాద్, తెలుగు ఉపాధ్యాయినులు సరిత, కవిత, నాగేశ్వరి వ్యాయామ ఉపాధ్యాయుడు నాగు, పయ్యావుల ప్రకాశ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలి

మఠంపల్లి : మండలంలో శుక్రవారం జరిగే రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, పార్టీ మండల సీనియర్ నాయకుడు ఆదూరి కిషోర్ రెడ్డిలు కోరారు. రూ.80 కోట్లతో చేపట్టనున్న మట్టపల్లి– హుజూర్‌నగర్ రోడ్డు విస్తరణ పనులకు గురువారం మండల కేంద్రంలో మంత్రి చేయబోయే శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. అదేవిధంగా చౌటపల్లి వద్ద రూ.10 కోట్లతో చేపట్టబోయే మేళ్లచెరువు– చౌటపల్లి డబుల్ రోడ్డు నిర్మాణానికి కూడా మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. వారివెంట మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, కొండేటి రామిరెడ్డి, కర్నె వెంకటేశ్వర్లు, లింగయ్య యాదవ్, వీరబాబు, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళకు ప్లేట్‌లెట్స్ దానం

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన బాణాల మేరమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కోదాడలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఆమెకు ఓ పాజిటివ్ రక్తం ప్లేట్‌లెట్స్ అత్యవసరం కావడంతో నడిగూడెంకు చెందిన గంటెపంగు నాగార్జున్ ఓ పాజిటివ్ ప్లేట్‌లెట్స్ దానం చేశారు. దీంతో నాగార్జునను పలువురు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మకు బోనాలు



నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నెలో బోనాలతో ముత్యాలమ్మ ఆలయానికి వెళ్తున్న మహిళలు



హుజూర్‌నగర్ రూరల్ : బోనాల వేడుకలో పాల్గొన్న గ్రామపెద్దలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ముత్యాలమ్మ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో ముత్యాలమ్మ ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ సర్పంచ్ రాధికా దేశ్‌ముఖ్, అఖిలపక్ష నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పెంచికల్‌దిన్నెలో..

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నెలో గురువారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. మహిళలు కొత్త కుండలో నైవేద్యం వండి బోనాలతో ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

బీజేపీ సభ్యత్వాలు నమోదు

నడిగూడెం : బీజేపీ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ కోకన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని శ్రీరంగాపురంలో నిర్వహించిన ఆ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు నారాయణ, ఓరుగంటి కిట్టు, లతీఫ్, బండారు శోభారాణి, మేకల నాగరాజు, చిలక బాలకృష్ణ, వీరన్న, నూకపంగు గుర్వయ్య, రౌతు కళ్యాణ్ పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ

మునగాల : రూ.రెండు లక్షల రుణమాఫీలో భాగంగా రేషన్ కార్డు లేని రైతు కుటుంబాల నుంచి వివరాల సేకరణకు గ్రామాల్లో సర్వే చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఆకుపాముల, కోదండ రామాపురం, నరసింహాపురం, 31న ముకుందాపురం, బరాఖత్‌గూడెం, సెప్టెంబర్ 2న గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణిలలో, 3న నారాయణగూడెం, కలకోవ, విజయరాఘవపురం, 4న రేపాల, నర్సింహులగూడెం, జగన్నాథపురం, సీతానగరం, 5న నేలమర్రి, మాధవరం, 6న తాడ్వాయి, వెంకట్రాంపురంలలో సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రైతులు తమ దరఖాస్తులను అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.

రైతు కుటుంబసభ్యుల నిర్ధారణ

కోదాడరూరల్ : అర్హత ఉండి రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణను అన్ని గ్రామాల్లో చేపడుతున్నట్లు ఏఓ పాలెం రజిని తెలిపారు. గురువారం కాపుగల్లు రైతు వేదికలో రుణమాఫీ కాని రైతుల నుంచి ఆమె దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. 30వ తేదీన గుడిబండ, 31న కోదాడ, వచ్చే నెల 2న తమ్మరబండపాలెం, 3న తొగర్రాయి, 4న గణపవరం, 5న ఎర్రవరం, 6న కొమరబండ, 9న కూచిపూడి, 10న రెడ్లకుంట, 11న దోరకుంటలో కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం వ్యవసాయాధికారులు రానున్నారని, ఆయా తేదీల్లో రైతులు అందుబాటులో ఉండాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెందిన బీసీ యువజన సంఘం జిల్లా నాయకుడు కొంపెల్లి వీరబాబు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు గన్నా నరసింహారావు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఇరువురికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ మునగాల మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. కలకోవ గ్రామ తాజామాజీ సర్పంచ్, వీరబాబు భార్య కొంపెల్లి సుజాత, నరసింహారావు సతీమణి తాజా మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గన్నా భవాని కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల పార్టీ నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, వేనేపల్లి వీరబాబు, పనస విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ దంపతుల పాలనలో సంతోషంగా ప్రజలు

కోదాడరూరల్ : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పాలనలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎర్నేని వెంకటరత్నంబాబు అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తమ్ దంపతులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రైతు రుణమాఫీపై మల్లయ్యయాదవ్ చేస్తున్న ఆరోపణల్లో అర్థం లేదన్నారు. చందు నాగేశ్వరరావు, రావెళ్ల కృష్ణారావు, ఎండీ.ఫాతిమా, నెమ్మాది దేవమణి, వెంకటేశ్వర్లు, భాస్కర్, వేలాద్రి, నరసింహారావు ఉన్నారు.

వరి నారుపై గడ్డిమందు పిచికారీ

- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



గడ్డి మందు కొట్టడంతో ఎర్రబారిన నారుమడి

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో రైతు కొండా చిన్న వీరభద్రయ్యకు చెందిన 8 ఎకరాల నారుమడిపై రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారీ చేశారు. దీంతో నారుమడి దెబ్బతిని ఎండిపోతోందని బాధిత రైతు తెలిపారు. శుక్రవారం నాటు వేయాల్సి ఉండగా ఇలా చేశారని తెలిపారు. నారుపై గడ్డిమందు పిచికారీ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

మోతె : ఉద్యోగులకు బదిలీలు సహజమని మోతె మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు అన్నారు. గురువారం రాఘవాపురంలో గల ప్రభుత్వ పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన నిమ్మల శ్రీనివాస్, డి.వినోదభాయ్‌లకు ప్రధానోపాధ్యాయులు మంజుల అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు లింగయ్య, సురేష్, మాజీ సర్పంచ్ గుండాల గంగులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కిష్టమ్మ, యువకులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని వినతి

హుజూర్‌నగర్ : రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సీపీఎం ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అనంతరం సీనియర్ అసిస్టెంట్ మట్టయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కూడా షరతులు లేకుండా అమలు చేయాలని, రుణమాఫీ అయిన రైతులకు తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, పి.హుస్సేన్, శీలం శ్రీను, యోన, మురళి, వెంకటేశ్వర్లు, వీరమల్లు, వెంకటరెడ్డి, వెంకటనారాయణ, సాంబయ్య, వీరస్వామి, నరసింహాచారి, సైదా, ఖాసీం, సీతయ్య, వెంకటేష్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సీపీఎం అనుబంధ రైతు సంఘం నాయకులు భూక్యా పాండునాయక్, శాఘంరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో డీటీకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రుణమాఫీలో రేషన్‌కార్డు నిబంధన తేవడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు కంటు కోటయ్య, పాడిశెట్టి రాము, శంభయ్య, ఉన్నారు.

మునగాల : రూ.రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని రైతులందరికీ ఎటువంటి షరతులు లేకుండా వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం 40 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, రైతు సంఘం మండల నాయకులు దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, షేక్ సైదా, సొంపంగు జానయ్య, ఆరె.రామకృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, బచ్చలకూరి స్వరాజ్యం, తుమ్మల సతీష్, గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, వెంకటాద్రి, కృష్ణారెడ్డి, వెంకన్న, వీరబాబు, శేఖర్‌రెడ్డి, పిచ్చయ్య పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మోతె : ఎలాంటి షరతులు లేకుండా గడువులోగా రైతుల రుణమాఫీ పూర్తి చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో గురువారం మోతె తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీలో తెల్లరేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సంఘమిత్రకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం.గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యుడు గుంటగాని ఏసు, నాగం మల్లయ్య, సోమగాని మల్లయ్య, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని కోరుతూ గురువారం నడిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వి.సరితకు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, ముస్కు వీరస్వామి, బొడ్డు ప్రసాద్, రాంబాబు, ఉప్పమ్మ పాల్గొన్నారు.

చిలుకూరు : ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల వరకు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని పలువురు సీపీఎం నాయకులు కోరారు. ఈమేరకు గురువారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ ధృవకుమార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, సీపీఎం మండల కార్యదర్శి నాగాటి రాములు, నాయకులు రాంబాబు, ఎగ్గడి లింగయ్య, నారసాని వెంకటేశ్వర్లు, కిరణ్, వీరమల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మోతె : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు కోరారు. రాష్ట్ర సీపీఎం కమిటీ పిలుపు మేరకు గురువారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి డిసెంబర్ 2023 వరకు రుణాలు తీసుకున్న రైతులకు, బ్యాంకుల్లో వివిధ సమస్యలతో రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, మండల పార్టీ కార్యదర్శి సరికొండ శ్రీను, కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, మచ్చ సోమయ్య, శ్రీధర్, ఎడ్ల సైదులు, అంజి ఉన్నారు.

గరిడేపల్లి : అర్హులైన రైతులందరికీ రూ. 2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేషన్‌కార్డు పేరుతో కొర్రీలు పెట్టడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్, జనాల సోమయ్య, వెంకట్‌రెడ్డి, సుధాకర్, లచ్చిరెడ్డి, వీరసేనారెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 31, సెప్టెంబర్ 1, 2 తేదీల్లో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు మేకల రాజేశ్వరి కోరారు. గురువారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సభ్యురాలు వల్లపుదాసు సంతోష, సభ్యులు సువార్త, లక్ష్మి, రేణుక, మల్లమ్మ, వెంకటమ్మ, నర్సమ్మ, నాంచారమ్మ, వేల్పుల చుక్కమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ప్రారంభం

మఠంపల్లి : మండల కేంద్రంలోని మాంట్ పోర్డు స్కూల్‌లో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ వినోద్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారని వారికి అండర్– 14, అండర్– 17 బాలుర విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శేసిరెడ్డి, మౌలానా, వెంకటేశ్వర్లు, రిటైర్డ్ పీఈటీ బాల్‌రెడ్డి, నియోజకవర్గ క్రీడల మాజీ సెక్రటరీ మన్నెం సీతారామిరెడ్డి, మండల పీఈటీలు వల్లపుదాసు మైసయ్యగౌడ్, వెంకటేశ్వరరావు, ఉపేందర్‌రెడ్డి, సునీత, నరేష్, శివనాగరాజు, ముక్కంటి, వీరస్వామి, సతీష్, జయ, విజయ, కాశీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ